క్లుప్తంగా

వేలంలో పెరిగిన ఆదాయం



వేలం నిర్వహిస్తున్న దేవదాయశాఖ సిబ్బంది

రాయదుర్గంటౌన్‌:పాత బస్టాండ్‌లో టోల్‌ గేట్‌ వసూలుకు సోమవారం జరిగిన వేలం పాటలో దేవదాయశాఖకు ఆదాయం పెరిగింది. పట్టణం లోని కోటలో వెలసిన ప్రసన్న వేంకటరమణ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉరవకొండ దేవ దాయశాఖ ఇన్‌స్పెక్టర్‌ రాణి, రాయదుర్గం దేవదాయశాఖ ఈఓ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో టోల్‌ గేట్‌ వసూలుకు బహిరంగ వేలం వేశారు. వేలంలో 13 మంది పాటదారులు పాల్గొన్నారు. పోటాపోటీగా సాగిన వేలంలో రూ.10 లక్షలకు టోల్‌ గేట్‌ సుంకం వసూలును దబ్బటి ఉదయ్‌ దక్కించుకున్నాడు. గత ఏడాది కంటే దేవదాయశాఖకు రూ.2.40 లక్షల ఆదాయం అధికం సమకూరింది.

వడదెబ్బను నిర్లక్ష్యం చేస్తే ప్రమాదమే



లింగదహాళ్‌లో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

బొమ్మనహాళ్‌: వడదెబ్బను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయమే అని శ్రీధరఘట్ట పీహెచ్‌సీ డాక్టర్‌ గీతాభార్గవి హెచ్చరించారు. సోమవారం మండలంలోని లింగదహాళ్‌లో వడదెబ్బ, సీజనల్‌ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు వెంకటరమణ, అలివేలు, ఎర్రమ్మ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సింహవాహనంపై ఊరేగిన శ్రీనివాసుడు



సింహవాహనంపై ఊరేగుతున్న శ్రీనివాసుడు

బొమ్మనహాళ్‌: మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి సింహవాహనంపై ఊరేగారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని సోమవారం ఉదయం నుంచి స్వామికి పవిత్ర గంగాజలాభిషేకం, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, విశేష పుష్పాలంకరణ, మహా మంగళహారతి, అన్నప్రసాద వినియోగాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేతంగా ఉత్సవ విగ్రహాలను వీధుల్లో ఊరేగించారు.

విద్యుత్‌ ట్రాన్స్‌ఫార్మర్‌ ధ్వంసం

కళ్యాణదుర్గం రూరల్‌: మండలంలోని బోరంపల్లిలో వంక రామ్మోహన్‌ రెడ్డి తోటలో ఏర్పాటు చేసిన విద్యుత్‌ ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం అర్ధరాత్రి ధ్వంసం చేశారు. అందులోని కాపర్‌ను ఎత్తుకెళ్లారని బాధితుడు రామ్మోహన్‌ తెలిపాడు.

కర్ణాటక మద్యం పట్టివేత



పట్టుబడిన మద్యంతో ఎస్‌ఐ ఆంజనేయులు

కళ్యాణదుర్గం రూరల్‌: మండలంలోని కొత్తూరు గ్రామ సమీపంలో సోమవారం బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని సెబ్‌ పోలీసులు పట్టుకున్నారు. ఈ దాడిలో కర్ణాటక మద్యం 576 టెట్రా ప్యాకెట్లలను స్వాధీనం చేసుకుని, ముగ్గురిని అరెస్ట్‌ చేసినట్లు సెబ్‌ సీఐ వెంకట్‌ తెలిపారు. కార్యక్రమంలో కళ్యాణదుర్గం సెబ్‌ పోలీసులు పాల్గొన్నారు.

కంబదూరు: మండలంలోని ములకనూరు క్రాస్‌ వద్ద పూజారి తిమ్మరాజు అనే వ్యక్తి నుంచి 432 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ ఆంజనేయులు సోమవారం తెలిపారు. కర్ణాటకలోని వైఎస్‌హెచ్‌ కోట నుంచి ద్విచక్ర వాహనంపై మద్యం తరలిస్తూ పట్టుబడినట్లు తెలిపారు.

ఉపాధి పనుల్లో నాణ్యత పాటించాలి

- పనులను పరిశీలించిన పీడీ వేణుగోపాల్‌ రెడ్డి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న డ్వామా పీడీ వేణుగోపాల్‌రెడ్డి

రాయదుర్గం రూరల్‌: ఉపాధి పనుల్లో నాణ్యత పాటించాలని డ్వామా పీడీ వేణుగోపాల్‌ రెడ్డి అన్నారు. సోమవారం ఆవులదట్ల, కెంచానపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులు, ఫారంపాండ్‌ పనులను ఆయన పరిశీలించారు. ఉపాధి కూలీలకు రూ.300 కూలీ ఇస్తున్నట్లు తెలిపారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ఉదయం 6 గంటలకే పనులు ప్రారంభించి, 10 గంటల్లోపు ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. కూలీలకు ఓఆర్‌ఎస్‌ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్‌ ఏపీఓ దేవరాజ్‌ , ఏపీడీ ఆయేషా, ఫీల్డ్‌ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

భైరవానితిప్ప ప్రాజెక్టుతో సస్యశ్యామలం





ప్రచారంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, పోలేపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య,చిత్రంలో ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ,గోరంట్ల మాధవ్‌

- రైతులను రాజుగా చూడాలన్నదే మా కల
- పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని గెలిపించండి
- రోడ్‌షోలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు రంగయ్య, శంకరనారాయణ

బ్రహ్మసముద్రం: భైరవాని తిప్ప ప్రాజెక్టుతో బ్రహ్మసముద్రంతోపాటు నియోజకవర్గంలోని 114 చెరువులకు నీరు ఇచ్చి, ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని ముప్పులకుంట, పిల్లలపల్లి, గొంచిరెడ్డిపల్లి, నాగిరెడ్డిపల్లి, ఎర్ర కొండాపురం, భైరసముద్రం, చెలిమేపల్లి, గొల్లలదొడ్డి, గోవిందయ్య దొడ్డి, వేపులపర్తి, గుండిగానిపల్లి, పోలేపల్లి, భైరవానితిప్ప, కపటనింగనపల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్‌, రాష్ట్ర కురుబ సంఘం నాయకురాలు బుల్లే శివబాల, పార్టీ నేత ఉమామహేశ్వరనాయుడుతో కలిసి ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య రోడ్‌షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన రోడ్‌షోలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఊరూరా గజమాలలు వేసి, ఘన స్వాగతం పలికారు. అనంతరం తలారి రంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే డబ్బుతో పనులు చేసే కాంట్రాక్టర్‌ కావాలా..? ప్రజల కోసం పరితపించే ప్రజాసేవకుడు కావాలా? అని రంగయ్య ప్రజలను ప్రశ్నించారు.

టీడీపీని చిత్తుగా ఓడించండి ..

ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్‌ గుర్తుకు ఓటు వేసి, టీడీపీని చిత్తుగా ఓడించాలని ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ ఓటర్లను కోరారు. చంద్రబాబు పాలనలో ప్రజలు ఎలా నష్టపోయారో గుర్తించుకోవాలన్నారు. అమలు కానీ 650 హామీలు ఇచ్చి ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. జగన్‌ అంటే ప్రజలకు ఒక నమ్మకమని చెప్పారు. వైఎస్సార్‌సీపీతోనే ప్రజా సంక్షేమం సాధ్యమన్నారు. ఎంపీ గోరంట్ల మాధవ్‌ మాట్లాడుతూ 2019కు ముందు రాష్ట్రం ఎలా ఉందో...వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి గెలిచాక ఎలా ఉందో చూడాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అసెంబ్లీలో మాట్లాడే అవకాశం సీఎం జగన్‌ కల్పించారన్నారు. సౌమ్యుడైన తలారి రంగయ్యను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కురబ సంఘం రాష్ట్ర నాయకురాలు బుల్లే శివబాల మాట్లాడుతూ 20 ఏళ్ల టీడీపీకి పని చేసినా గుర్తింపు రాలేదన్నారు. టీడీపీలో ఎంపీ టికెట్‌ సూట్‌ కేసులతో డబ్బులు ఇచ్చిన వారికి కేటాయించారన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, కురబ సంఘం తాలూకా అధ్యక్షుడు దొణస్వామి, ఎస్సీ సెల్‌ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్‌, నాయకులు తరిమెల వంశీ ఓబులరెడ్డి, జెడ్పీటీసీ ప్రభావతి, ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, ఏడీసీసీ బ్యాంక్‌ డైరెక్టర్‌ రామాంజనేయులు, వీరశైవ లింగాయిత్‌ డైరెక్టర్‌ ప్రసాద్‌ రెడ్డి, మండల కన్వీనర్‌ బసవరాజు, సీనియర్‌ నాయకులు గంగాధరప్ప, రేవన్న, పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి అశోక్‌ రెడ్డి, వైస్‌ ఎంపీపీ వెంకటేశ్‌నాయక్‌, నాయకులు ఎర్రిస్వామి, తిప్పేస్వామి గౌడ్‌, నజీర్‌, యల్లప్ప, సర్పంచులుశెట్టి గారి మంజునాథ్‌, తలారి గోవిందప్ప, బీపీ ప్రేమ, రంగప్ప, సుజాతమ్మ, ఆది నారాయణరెడ్డి, ఎంపీటీసీలు నరసింహులు,నగేష్‌, మండల రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, ఎస్సీ సెల్‌ దేవపుత్ర, మాజీ సర్పంచు నరసింహులు పాల్గొన్నారు.

పారిశ్రామికాభివృద్ధికి కృషి



17వ వార్డులోని వెంకటేశ్వర కాలనీవాసులతో మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు

కణేకల్లు: రాయదుర్గం ప్రాంతంలో సోలార్‌ పవర్‌ ప్రాజెక్టులు తీసుకొచ్చి పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పేర్కొన్నారు. డి.హిరేహాళ్‌, కణేకల్లు, బొమ్మనహాళ్‌, రాయదుర్గం మండలాల్లో అనుకూలమైన ప్రాంతాల్లో సోలార్‌ పవర్‌ ప్రాజెక్టులు నెలకొల్పి, రైతులకు ఆదాయ మార్గాన్ని చూపించి, కూలీలకు కూడా పనులు కల్పిస్తామని అన్నారు. సోమవారం మండలంలోని యర్రగుంట, నల్లంపల్లి, పుల్లంపల్లి, పులచెర్ల, గోపులాపురం గ్రామాల్లో మెట్టు రోడ్‌ షో నిర్వహించారు. సర్పంచులు ప్రకాష్‌చౌదరి, బోయ రవి, మాజీ సర్పంచు పాటిల్‌ చెన్నకేశవరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ వైస్‌ చైర్మన్‌ యంద్రకాయల వన్నూరప్ప, నాయకులు కృష్టారెడ్డి, కెంగుట రామిరెడ్డి, బండి బసవరాజులతో కలిసి రోడ్‌ షో నిర్వహించారు. గ్రామాల్లో అడుగడుగునా మెట్టుకు ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు నీరాజనం పలికారు.

గుర్తుండిపోయే ఒక్క స్కీమైనా ప్రవేశపెట్టాడా?

14 ఏళ్లపాటు సీఎంగా పనిచేసిన చంద్రబాబు.. ఆయన హయాంలో గుర్తుండిపోయే ఒక్క పథకమైనా ప్రవేశపెట్టారా? అని మెట్టు గోవిందరెడ్డి ప్రశ్నించారు. బాబు పేరు చెబితే పథకం ఒక్కటీ గుర్తుకు రాదన్నారు. అధికారంలో ఉన్నన్ని రోజులు చంద్రబాబు అండ్‌ కో ప్రజాధనాన్ని దోచుకున్నారని, పేదల సంక్షేమం పట్టించుకోలేదన్నారు. మహానేత వైఎస్సార్‌, జగన్‌ పేరు చెబితే ఎన్నో పథకాలు గుర్తుకు వస్తాయన్నారు. 2014 ఎన్నికల్లో 650 హామీలిచ్చిన చంద్రబాబు.. వాటిలో ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. రైతు రుణమాఫీ, బంగారు రుణాల మాఫీ, డ్వాక్రా రుణాల మాఫీ, నిరుద్యోగులకు నిరుద్యోగభృతిలాంటి ఎన్నో హామీలు అమలు చేయకుండా అన్ని వర్గాల వారినీ మోసం చేసిన నీచుడు చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు పామిడి వీరాంజనేయులు, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్‌ నాగిరెడ్డి, పీఏసీఎస్‌ అధ్యక్షులు పైనేటి తిమ్మప్ప చౌదరి, మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, మండల కన్వీనర్‌ ఆలూరు చిక్కన్న, పట్టణ కన్వీనర్‌ టీ.కేశవరెడ్డి, ఎంపీటీసీ గంగమ్మ, గోపులాపురం వైస్‌ సర్పంచు గోపాల్‌, నాయకులు కోళేకుర్తి జయరామ్‌రెడ్డి, పాటిల్‌ వెంకటరెడ్డి, బోయనేని కిష్టప్ప, రవిప్రకాష్‌రెడ్డి, కాంట్రాక్టర్‌ రవీ, బషీర్‌, హంపి, మహమ్మద్‌, పుల్లంపల్లి పెద్దిరెడ్డి, హనుమంతరెడ్డి, కె.ఈరన్న, అశోక్‌, కె.నాగరాజు, భీమిరెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గెలిపించండి..మీ బాగోగులు చూసుకుంటా

రాయదుర్గంటౌన్‌: 'ముఖ్యమంత్రి వైఎస్‌ జగనన్న ఆదేశాల మేరకు సేవకుడిగా మీ ముందుకొచ్చా.. త్వరలో జరిగే ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించండి.. మీ బాగోగులు నేను చూసుకుంటా'.. అంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, వార్డు ఇన్‌చార్జ్‌ బషీర్‌ అహ్మద్‌ కలిసి పట్టణంలోని 17వ వార్డులోని వెంకటేశ్వరకాలనీలో ప్రజలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ రూ.లక్షల్లో లబ్ధి చేకూరిందన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే ఈనెల 13న జరిగే ఎన్నికల్లో మరోసారి ఫ్యాన్‌ గుర్తుకు ఓటేసి జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

మా నాన్నను గెలిపించండి



గలగల గ్రామంలో ప్రచారం చేస్తున్న మెట్టు విశ్వనాథరెడ్డి

గుమ్మఘట్ట: మానాన్న మెట్టు గోవిందరెడ్డిని గెలిపించాలని మెట్టు విశ్వనాథరెడ్డి సోమవారం ప్రచారం చేశారు. మండలంలోని గలగల, ఎన్‌కే దొడ్డి, పైదొడ్డి, గొడ్లయ్య దొడ్డి, గ్రామాల్లో ఆయన ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్‌ గౌని లక్ష్మీకాంత రెడ్డి, సర్పంచులు హేమక్క, రమేష్‌, రాజేష్‌, అనిల్‌ నాయకులు సిద్దన్న, ఈరన్న, బాగన్న, మెకానిక్‌ బాషా, శివయ్య, మల్లికార్జున, మంజునాథ, బీటీపీ గోవిందు, ఆర్‌టీ లక్ష్మీకాంతరెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణ రెడ్డి, తాళ్లకెర వీరభద్రరెడ్డి, శివకుమార్‌, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం



11వ వార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న మెట్టు యశోదమ్మ



28వ వార్డులో ప్రచారం చేస్తున్న కుశాల్‌రెడ్డి



రెండో వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ పొరాళ్ల శిల్ప

రాయదుర్గంటౌన్‌: పల్లెపల్లెలోనూ ఫ్యాన్‌ ప్రభంజనం సృష్టించడం ఖాయమని, వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలనకు మరోసారి అండగా నిలవాలని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సతీమణి మెట్టు యశోదమ్మ కోరారు. సోమవారం పట్టణంలోని 11వ వార్డులో మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ పొరాళ్ల శిల్ప, వార్డు కౌన్సిలర్‌ గౌని లావణ్య, పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో మహిళా విభాగం పట్టణ కన్వీనర్‌ వైజాగ్‌ రిబ్కా, వార్డు ఇన్‌చార్జ్‌ గౌని శ్రీరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెట్టు కుశాల్‌రెడ్డి ప్రచారం

రాయదుర్గంటౌన్‌: తన తండ్రి మెట్టు గోవిందరెడ్డిని త్వరలో జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని మెట్టు కుశాల్‌రెడ్డి ఓటర్లను కోరారు. పట్టణంలోని 28వ వార్డులో వార్డు కౌన్సిలర్‌ పొరాళ్ల గోవిందరాజులు, పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు.

వైఎస్సార్‌సీపీతోనే పేదల సంక్షేమం

రాయదుర్గం రూరల్‌: అన్ని వర్గాల సంక్షేమం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని వేపరాల, వడ్రహొన్నూరు, 74 ఉడేగోళం గ్రామాల్లో ఉపాధి కూలీల వద్దకు జెడ్పీటీసీ మల్లికార్జున, మండల కోఆప్షన్‌ సభ్యులు దిలావర్‌ బాషా, బోర్‌వెల్‌ నాగిరెడ్డి, రేకులకుంట శివారెడ్డితో కలిసి వెళ్లి సోమవారం ఆయన ప్రచారం చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ విద్యావతి, భర్త శివారెడ్డి, గ్రామ సర్పంచ్‌ ఎర్రిస్వామి రెడ్డి నాయకులు రహిమాన్‌ , ఉప్పర నాగేంద్ర, కేఆర్‌ వెంకటేశులు, ఉలుగుప్ప, భీమన్న, అరుణ్‌ కుమార్‌, బోర్‌వెల్‌ ఆనందరెడ్డి, రామాంజనేయులు, వెంకటస్వామి, రామన్న, శంకర్‌, ఉప్పర గిరి పాల్గొన్నారు.

రాయదుర్గంలో జోరుగా ప్రచారం

రాయదుర్గంటౌన్‌: పట్టణంలోని 1,2 వార్డులో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సతీమణి యశోదమ్మ, కుమారులు విశ్వనాథరెడ్డి, కుశాల్‌రెడ్డి సోమవారం ప్రచారం చేశారు. ఫ్యాన్‌ గుర్తుకు ఓటు వేసి, వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. చంద్రబాబు మాటలు నమ్మితే అభివృద్ధి, సంక్షేమం ఆగిపోతుందన్నారు. విలువలు, విశ్వసనీయతతో మంచి చేస్తున్న జగనన్న పాలనను స్వాగతించాలని కోరారు.



సంక్షేమ పథకాలపై ఉపాధి కూలీలకు వివరిస్తున్న మాధవరెడ్డి

ఉద్దేహాళ్‌, గోవిందవాడలో ప్రచారం

బొమ్మనహాళ్‌: మండలంలోని ఉద్దేహాళ్‌, గోవిందవాడ గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు. మాజీ మండల కన్వీనర్‌ ఈశ్వరరెడ్డి, సీనియర్‌ నేత లోకేష్‌ ఆధ్వర్యంలో నాయకులు ప్రసాద్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, జగదీశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, వన్నూరుస్వామి, రవి, చంద్ర, వన్నూరుస్వామి, తిప్పేస్వామి, సుధాకర్‌ ప్రచారం చేశారు.

వైఎస్సార్‌సీపీలో వెల్లువలా చేరికలు



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, పార్టీ నేత ఉమా



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో పార్టీ నేత ఉమా మహేశ్వరనాయుడు

బ్రహ్మసముద్రం: మండలంలోని పిల్లలపల్లిలో ముద్దినాయనపల్లికి చెందిన టీడీపీ కార్యకర్తలు బోయ అమరేష్‌, సుగాలి అశోక్‌ నాయక్‌, పిల్లలపల్లికి చెందిన వడ్డే ఈరన్న ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, పార్టీ నేత ఉమా సమక్షంలో సోమవారం పార్టీలో చేరారు. గొంచిరెడ్డిపల్లిలో కంబదూరు మండలం రాంపురం నుంచి కాంగ్రెస్‌ పార్టీకి చెందిన ఏడు కుటుంబాలు పార్టీలో చేరాయి. కురుబ మహంతేష్‌, నారాయణ, తిమ్మప్ప, నాగర్జున, మహేంద్ర, చింతకాయల నరసింహులు, కావలి ఎర్రిస్వామి, కురుబ నవీన్‌లు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కంబదూరు మండలం కొత్తూరుకు చెందిన కురుబ హరీష్‌, యేసు, నేసే ఆదిమూర్తి, ఆంజనేయులు, కురుబ మనోహర్‌, కురుబ మర్రిస్వామితోపాటు పలువురు పార్టీలో చేరారు. నాగిరెడ్డిపల్లి సమీపంలో కంబదూరు మండలం తిమ్మాపురానికి చెందిన వడ్డే రాజశేఖర్‌, వడ్డే నాగరాజు, పెద్ద మారెన్నలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు.

12 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

కళ్యాణదుర్గం రూరల్‌: మున్సిపాలిటీలోని 16వ వార్డుకు చెందిన బ్రహ్మయ్య, విజయ్‌, రామకృష్ణ, లక్ష్మన్న, వేణు, నరసింహులు, బ్రహ్మయ్య, పవన్‌, వంశీ, వరుణ్‌, కార్తీక్‌, విజయ్‌, 12 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో సోమవారం చేరారు. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, పార్టీ నేత ఉమా పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు.



నాగిరెడ్డిపల్లి సమీపంలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య



పిల్లలపల్లిలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

టీడీపీని చిత్తు చిత్తుగా ఓడించండి



మున్సిపాలిటీలోని 7వ వార్డులో ప్రచారం చేస్తున్న తలారి ఉషా



కంబదూరులో ప్రచారం చేస్తున్న నాయకులు



అనుంపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ మంజునాథ

శెట్టూరు: త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాన్‌ గుర్తుకు ఓటే వేయాలని, టీడీపీని చిత్తుచిత్తుగా ఓడించాలని ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య సోదరుడు రంగస్వామి ఓటర్లను కోరారు. సోమవారం జెడ్పీటీసీ మంజునాథ, కన్వీనర్‌ శివన్న, సోమనాథ రెడ్డి తదితరులు యాటకల్లు, చిన్నంపల్లి, అయ్యగార్లపల్లి, అనుంపల్లి గ్రామాల్లో ఇంటింటా విస్తృతంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో బొమ్మజ్జి రమేష్‌, రామకృష్ణ, హరినాథరెడ్డి, మాజీ ఎంపీపీ రామభీమప్ప, సర్పంచ్‌ ఈరన్న, మాజీ రమదాసు, గొల్ల చిత్తప్ప, వీరాంజినేయులు, రామాంజినేయులు, తిప్పేస్వామి, ఎమ్మెస్‌ రాయుడు, పూజారి పాలయ్య, మంజు, అనుంపల్లి సర్పంచ్‌ పాలయ్య, ఎంపీటీసీ ప్రకాష్‌, బాలజీ తదితరులు పాల్గొన్నారు.

7,12 వార్డుల్లో తలారి ఉష ప్రచారం

కళ్యాణదుర్గం రూరల్‌: ఫ్యాన్‌ గుర్తుకు ఓటేవేసి ఎమ్మెల్యేగా తలారి రంగయ్యను గెలిపించాలని మున్సిపాలిటీలోని 7,12 వార్డుల్లో తలారి ఉష సోమవారం ప్రచారం చేశారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి జగనన్నను సీఎం చేయాలని ఓటర్లను ఆమె కోరారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్‌ శ్రీనివాసులు, కౌన్సిలర్లు తిరుమల చంద్రమ్మ, సుదీప్తి సుధీర్‌, నాయకులు తిరుమల వెంకటేశులు, దివ్య, నాయకులు పాల్గొన్నారు.

కంబదూరులో విస్తృత ప్రచారం

కంబదూరు: మండల కేంద్రంలోని పలు కాలనీల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించి, ఫ్యాన్‌ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు,ఎంపీటీసీలు,వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



యాటకల్లులో ప్రచారంలో బ్యాలెట్‌ పేపర్‌ చూపుతున్న అభ్యర్థి తలారి రంగయ్య కుటుంబ సభ్యులు

మళ్లీ ఫ్యాన్‌ ప్రభంజనమే

- పల్లెపల్లెలోనూ పుంజుకున్న వైఎస్సార్‌సీపీ
- సర్వేలన్నీ మెట్టు గోవిందరెడ్డికి అనుకూలం
- పట్టుకోసం పాకులాడుతున్న టీడీపీ

రాయదుర్గం: నియోజకవర్గంలో ఫ్యాన్‌గాలి మళ్లీ బలంగా వీస్తోంది. పల్లె పల్లెలోనూ వైఎస్సార్‌సీపీ పాగా వేసింది. సర్వేలన్నీ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టుగోవిందరెడ్డికి అనుకూలంగా మారుతున్నాయి. దీంతో ఈసారి ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం సృష్టిస్తుందని ఆపార్టీ వర్గాలు అంటున్నాయి. రెండో స్థానంలోనైనా నిలవాలని కూటమి పార్టీలు పాకులాడుతున్నాయి. జగనన్న 58 నెలల పాలనలో 98 శాతం సంక్షేమం, అభివృద్ధి ఫలాలను ప్రజలు పొందారు.దీనికితోడు రాయదుర్గం ప్రాంతంలో రూ.10 వేల కోట్ల వ్యయంతో సోలార్‌ పవర్‌ ప్రాజెక్ట్‌, డీ హీరేహాళ్‌ మండలం జాజరకల్లు వద్ద రూ.544 కోట్లతో ఇథనల్‌ ఇంధన తయారీ పరిశ్రమ ఏర్పాటుకు సీఎం వైఎస్‌ జగన్‌ గ్రీన్‌ సిగ్నల్‌ ఇచ్చారు. రెండో సారి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పరిశ్రమల స్థాపనతో రాయదుర్గం ప్రాంత రూపురేఖలు మార్చేందుకు కృషి చేస్తున్నారు. అలాగే బీటీ ప్రాజెక్ట్‌ కు కృష్ణా జలాలు తీసుకొచ్చే అంశం వడివడిగా సాగుతుంది. ఉంతకల్లు బ్యాలెన్సింగ్‌ రిజర్వాయర్‌ నిర్మాణంతో శాశ్వత నీటి మోక్షం కల్పించే ప్రణాళికలు చేపట్టారు. టీడీపీ హయాంలో మంత్రిగా పని చేసిన కాలవ శ్రీనివాసులు ఈప్రాంత అభివృద్ధికి చేసిందేమీలేదు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత రోడ్లు, డ్రైనేజీలు, తాగు, సాగు నీటిరంగాలకు మోక్షం లభించింది. ఇవన్నీ వైఎస్సార్‌సీపీకి కలిసి వచ్చే అవకాశం ఉంది.

డీబీటీ ద్వారా రూ. 2,450.13 కోట్లు

రాయదుర్గం నియోజకవర్గంలో 58 నెలల కాలంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా డీబీటీ- నాన్‌ డీబీటీ ద్వారా రూ.2,450.13 కోట్లు ప్రజల ఖాతాల్లో ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి జమచేశారు. నాన్‌ డీబీటీతో ఇళ్లు, ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున ఖర్చుచేసింది. రాయదుర్గంలోని 32 వార్డులు 18 సచివాలయాల పరిధిలో డీబీటీ- నాన్‌ డీబీటీ ద్వారా రూ.369.62 కోట్లు పేదలకు ప్రభుత్వం అందించింది. వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలోకి రాగానే ఉద్యోగాల జాతర రానుంది. డి హీరేహాళ్‌, బొమ్మనహాళ్‌, కణేకల్లు, రాయదుర్గం మండలాల్లో రూ.10 వేల కోట్లతో ఏర్పాటయ్యే సోలార్‌ పవర్‌ ప్రాజెక్ట్‌లో ప్రత్యక్షంగా, పరోక్షంగా పది వేల మందికి పైగా ఉపాధి లభించనుంది. ఇథనల్‌ ఇంధన తయారీ పరిశ్రమలోనూ వెయ్యి నుంచి 2 వేల మందికి ఉపాధి లభిస్తోంది.

టీడీపీ వస్తే కరువు తెచ్చినట్టే : తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే కరువును మళ్లీ కొనితెచ్చుకున్నట్టవుతుంది. ఆ పార్టీ అధినేత చంద్రబాబుకు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా, టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులుకు 2014–19 మధ్య చీఫ్‌ విప్‌, మంత్రిగా రాయదుర్గం ప్రజలు అవకాశం కల్పించినా ప్రయోజనం లేదు. చెప్పిన ప్రతి హామీ నెరవేర్చలేక పోయారు. దీంతో ప్రజలు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు.